

హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎంఐఎం ఎల్లారెడ్డిగూడ అధ్యక్షుడు ఎస్‌కే.జాఫర్, నాయకులు సయ్యద్ యూసుఫ్, జహంగీర్, తదితరులు (బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి)



రన్ ఫర్ ఆర్గాన్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ భానుచంద్ర, రామ్‌నరేష్

అవయవదానంపై అవగాహన పరుగు

ఖైరతాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): బతికున్నప్పుడు రక్తదానం, మరణించిన తర్వాత అవయవదానం చేసి మరికొందరికి ప్రాణదానం చేయవచ్చునని అవగాహన కల్పిస్తూ పీవీ.నరసింహారావు మార్గంలో రన్ ఫర్ ఆర్గాన్ డొనేషన్ రన్ జరిగింది. మోహన్ ఫౌండేష్, మోహన్ బ్రిలీస్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో సంజీవయ్య పార్కు నుంచి 10కే, 5కే రన్‌లను మోహన్ ఫౌండేషన్ సీనియర్ ట్రాన్స్‌ప్లాంట్ కో ఆర్డినేటర్ డాక్టర్ భానుచంద్ర, బిల్స్ సీఈవో రామ్‌నరేష్ జెండా ఊపి ప్రారంభించారు. మరణానంతరం అవయవదానం చేస్తే ఎంతోమంది జీవితాలకు వెలుగులు ప్రసాదించే అవకాశం ఉంటుందని అతిధులు పేర్కొన్నారు. సమయానికి అవయవాలు లభించక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. అవగాహన పరుగులో యువత, విద్యార్థులు, వైద్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ

ఖైరతాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వాసవీ సేవా కేంద్రం విద్యా సహాయ నిధి ద్వారా ఆదివారం 400 మంది పేద విద్యార్థులకు ఫీజులు, పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. వాసవీ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీఎస్‌టీ శాఖ అదనపు కమిషనర్ నల్లా సాయి కిశోర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, వాసవీ సేవా కేంద్రం అధ్యక్షుడు కొల్లూరు రమేష్, ప్రధాన కార్యదర్శి నాచం ప్రభాకరన్, కోశాధికారి ఇల్లూరి నరేంద్ర కుమార్, పూర్వ అధ్యక్షులు ఆలంపల్లి రవికుమార్, జీవితకాలపు సలహాదారులు కొండ్లె మల్లికార్జున్, చీకట్‌మర్ల అశోక్‌కుమార్, విద్యా సహాయనిధి కమిటీ చైర్మన్ హనుమంతరావు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న జీఎస్‌టీ అదనపు కమిషనర్ నల్లా సాయికిశోర్

వీరశైవ లింగాయత్‌లు అన్ని రంగాల్లో రాణించాలి: స్పీకర్

రవీంద్రభారతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వీరశైవ లింగాయత్‌లు అన్ని రంగాల్లో రాణించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్ విద్యార్థులను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. లింగాయత్, లింగ బలిజలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల్ని విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంతో మంది అమరుల త్యాగఫలితం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం యువజన సంఘం అధ్యక్షుడు పెద్దపట్ల భరత్, కార్యదర్శి కడపల్ల సోమేశ్వరరావు, నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, దాట్ల హనుమత్ రాజు, పెట్లోళ్ల సంగమేశ్వర్, మల్లిఖార్జున్, శెట్టి శివకుమార్, దినేష్ పాలిట్, శివ శరణ్, రాచప్ప, శివప్ప, గాజుల శివ కుమార్, సూర్యశ్రావణి, విద్యులత, అశ్విని, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.



స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను సత్కరిస్తున్న అతిథులు

తవ్వేశారు.. వదిలేశారు

(1వ పేజీ తరువాయి)

చెల్లించిన అనంతరం రోడ్డు తవ్వేందుకు అనుమతినిస్తారు. పనులు పూర్తయిన అనంతరం జీహెచ్ఎంసీ పునరుద్ధరణ పనులు చేపడుతుంది. ఈ విషయంలో వాటర్‌బోర్డుకు మినహాయింపునిచ్చారు. ఇంజనీరింగ్ వ్యవస్థ ఆ విభాగంలో కూడా ఉండడంతో కొద్ది మేర రోడ్డు తవ్వే పనులకు సంబంధించి పునరుద్ధరణ పనులు చేసే బాధ్యత బోర్డుకు అప్పగిస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే, చాలా ప్రాంతాల్లో బోర్డు అధికారులు రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టడం లేదు. లీకేజీల అరెస్టు, పైపులైన్ల మార్పు కోసం రహదారులు తవ్వి వదిలేస్తున్నారు. సకాలంలో పునరుద్ధరణ పనులు చేయని పక్షంలో సంబంధిత అధికారుల నుంచి జీహెచ్ఎంసీ వివరణ కోరే అవకాశముంది. అయినా బల్దియా బాధ్యత విస్మరిస్తోంది.

ఎన్నికల కోడ్ వల్లే : జీహెచ్ఎంసీ అధికారి..

ఎన్నికల కోడ్ ఉండడం వల్లే పనుల్లో కొంత జాప్యం జరిగింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన నేపథ్యంలో రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తామని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారొకరు చెప్పారు. కోడ్ అమలులో ఉన్నప్పుడు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టవద్దు.. మరమ్మతు, నిర్వహణ పనులు చేసే అవకాశమున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.





ప్రముఖ దంత వైద్యులు ఎం.ఎస్ గౌడ్ మనుమరాళ్లు, కీర్తి, వికాస్‌గౌడ్ దంపతుల కూతుళ్లు త్రిఖగౌడ్, మిష్కగౌడ్ ఆదివారం మాదాపూర్‌లోని శిల్పకళా వేదికగా కూచిపూడి రంగప్రవేశం చేశారు. నృత్య ప్రదర్శన ఆద్యంతం సభికులను ఆకట్టుకుంది. కూచిపూడి నాట్యగురువు జ్యోతిరెడ్డి పర్యవేక్షణలో గౌడ సిస్టర్స్ రంగ ప్రవేశానికి ప్రముఖ సినీనటుడు సుమన్, విశ్రాంత ఐఏఎస్‌లు కాకి మాధవరావు, కేవీ రమణాచారి, తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విశ్రాంత న్యాయమూర్తి ఈశ్వరయ్య, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సాయిబాబాగౌడ్, భారతీయం సత్యవాణి, నృత్య విమర్శకుడు జీవీ అన్నారావు తదితరులు హాజరయ్యారు.

కట్టు తప్పుతున్నారు!



- చదువుకునే వయసులో దారితప్పుతున్న మైనర్లు
- మద్యం, గుట్కాలకు అలవాటు
- బస్తీ విద్యార్థులే అధికమంటున్న సర్వేలు

"..ఓ బస్తీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి, పదో తరగతి తప్పిన విద్యార్థిని హఠాత్తుగా కనిపించకుండాపోయారు. పోలీసులు వారి కోసం అన్నిచోట్ల వెతికారు. చివరకు బంధువుల ఇంట్లో వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తాము ప్రేమించుకుంటున్నామంటూ సమాధానం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేశారు".

'అది ఓ ప్రభుత్వ పాఠశాల.. పదో తరగతి చదువుతున్న విద్యార్థులను సన్మార్గంలో పెట్టేందుకు ఉపాధ్యాయులు అనేక విధాలా ప్రయత్నించారు. చివరికి బుజ్జగించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో 90 శాతం మంది విద్యార్థులిచ్చిన సమాధానంతో వారు నిశ్చేష్టులయ్యారు. సాయంత్రం కాగానే మందు.. స్కూల్ విరామంలో గుట్కా, వినియోగిస్తున్నట్టు విద్యార్థులే స్వయంగా ఒప్పుకోవడంతో ఏం చేయాలో తెలియక చేష్టలుడిగారు.."

బంజారాహిల్స్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఇది ఒకరిద్దరితోనే పరిమితం కావడం లేదు. దాదాపు అన్ని మురికివాడలు, బస్తీల్లో ఇలాంటి సంఘటనలు ఎదురవుతూనే ఉన్నాయి. మురికివాడలకు చెందిన వారు మద్యం కోసం వైన్‌షాపులకు వెళుతుండగా డబ్బున్న మారాజు కొడుకులు పబ్‌లకు వెళ్లి మత్తులో తూగుతున్నారు. ఈ సమయంలో వారి మనసు వికృత చేష్టలకు ఉసి గొలుపుతుండటంతో గతి తప్పుతున్నారు. తల్లిదండ్రులకు కళంకం తెస్తున్నారు. నూనూగు మీసాల వయసులో చదువు, ఆట తప్పితే మరో ప్రపంచం గురించి పట్టించుకోని కుర్రకారు చేస్తున్న చేష్టలు తల్లిదండ్రులు, పోలీసులను కలవరపెడుతున్నాయి. నిన్న, మొన్నటి వరకు హిల్స్‌లో తాగి గొడవలకు దిగడం, రేసింగ్‌లకు పాల్పడటం వంటివి చేసే వారు. వయసులో ఉన్నారు కదా ఆ మాత్రం అల్లరి చేస్తారులే అని సర్దుకున్న పోలీసులు కౌన్సెలింగ్‌తో కొంత భయ పెట్టి పంపించారు. ఇటీవల కాలంలో మైనర్లు ప్రేమ పేరుతో చదువు వదిలేసి పారిపోతుండటం ఆందోళనకు గురిచేస్తుంది. కేవలం బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ప్రేమ పేరుతో పారిపోయిన వారి కేసులు రెండు నెలల్లో 30 ఉంటే అందులో 70 శాతం మైనర్లకు సంబంధించినవే ఉన్నాయి. తొమ్మిది, పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా పారిపోతున్నారు. కడుపు తీపితో పిల్లల ఆచూకీ కోసం తల్లిదండ్రులు స్టేషన్‌కు వస్తున్నారని, దర్యాప్తులో వారు ప్రేమికులని తెలియడంతో వారి బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పోలీసులంటున్నారు.

కౌన్సెలింగ్ చేసినా..

దారి తప్పుతున్న మైనర్లకు, యువతకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి దారికి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కొద్దికాలం బాగుంటున్న యువత ఆ తరువాత మళ్లీ పాతబాటలో నడుస్తున్నారు. పిల్లల గురించి తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో ముప్పు పొంచి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. పిల్లల కదలికలను గమనిస్తుండాలని, వారికి మంచి, చెడుల గురించి అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

బస్తీలోనే అధికం..

మైనర్ల ప్రేమ కథలు బస్తీల్లోనే అధికంగా చోటుచేసుకుంటున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. చదువుకునే ప్రాయంలో ప్రేమ పేరుతో పారిపోతూ కష్టాలు పడటమే కాకుండా పలు సందర్భాల్లో కేసులు పెట్టే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ఫిలింనగర్, రహ్మత్‌నగర్, యూసుఫ్‌గూడ, ఇందిరానగర్ ప్రాంతానికి చెందిన మైనర్లు ప్రేమ పేరుతో ఇళ్లు వదిలి పారిపోతున్నారు. రెండు నెలల క్రితం ఓ బస్తీకి చెందిన పదో తరగతి విద్యార్థిని మైనర్‌తో వెళ్లిపోయింది. విషయం తెలియక తల్లిదండ్రులు కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. పది రోజుల తరువాత వారు ఊటీలో ఉన్నట్టు తెలిసింది. ఫోన్‌లో మాట్లాడి వారిని ఒప్పించి పోలీసులు నగరానికి రప్పించారు. తనను బలవంతంగా ఎత్తుకెళ్లాడని విద్యార్థిని ఫిర్యాదు చేయడంతో బాలుడిపై కేసు పెట్టారు. ఇద్దరి తప్పు ఉన్నప్పటికీ ఇలాంటి కేసుల్లో చట్టం ఎలా చెబితే అలా నడుచుకోవాల్సి వస్తుందని పోలీసులు అంటున్నారు.

మద్యానికి బానిస..

విద్యార్థులకు మద్యానికి బానిసవుతుండటం ఆందోళన కలిగించే విషయం. బస్తీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో మెజారిటీ రాత్రి కాగానే మద్యం తాగి స్మార్ట్‌ఫోన్‌లో పోర్న్ సినిమాలు చూస్తున్నారు. బస్తీల్లో బెల్టు షాపులు అధికంగా ఉండటంతో చాటుమాటుగా అక్కడకు వెళ్లి విద్యార్థులు మద్యం తాగుతున్నట్టు ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది. మైనర్లకు మద్యం సరఫరా చేసే వారిపై కేసులు పెట్టాలని స్వచ్ఛంద సంస్థలు పోలీసులను కోరుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఈ విధంగా ఉంటే ధనవంతుల బిడ్డలు వీకెండ్ రాగానే పబ్‌లు, హుక్కా సెంటర్‌లంటూ దారి తప్పుతున్నారు. గత నెలలో మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో హుక్కా సెంటర్లపై పోలీసులు దాడి చేయగా కొంతమంది మైనర్లు పట్టుబడ్డారు.

డంపింగ్‌యార్డుగా మారుతున్న శ్మశానవాటిక

యూసఫ్‌గూడ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-3 శ్మశానవాటిక డంపింగ్ యార్డ్‌గా మారుతుందని, అధికారులు దృష్టి సారించాలని పీజేఆర్ ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల ఐక్య సంఘం నాయకులు కోరారు. ఆదివారం ఎస్పీఆర్ హిల్స్‌లోని పీజేఆర్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు వేముల యాదయ్య మాట్లాడుతూ బోరబండ శ్మశానవాటిక అభివృద్ధి కోసం మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సహకారంతో కోటి 75 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. కొన్ని పనులు జరిగాయని, మరికొన్ని జరుగుతున్నాయన్నారు. శ్మశానవాటిక గురించి పట్టించుకోకపోవడంతో డంపింగ్‌యార్డ్‌గా మారిందన్నారు. దళితులంతా కలిసి శ్మశానవాటిక కమిటీ వేసుకుంటే తమకు అభ్యంతరం లేదని, సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. దళిత నాయకుడు గ్యార నాగరాజు మాట్లాడుతూ శ్మశానవాటిక అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. సమావేశంలో పీజేఆర్ ఎస్పీఆర్ హిల్స్ ఉమ్మడి బస్తీల ఐక్య సంఘం చైర్మన్ సీతారాంరెడ్డి, వైస్ చైర్మన్ గొలుసుల ఎల్లయ్య, సంఘం నాయకులు అబ్బయ్య, సుబ్బయ్య, వేముల వెంకటేష్, భాస్కర్, కేశవులు, మాణిక్యం, సాయి పాల్గొన్నారు.



చెత్తా, చెదారంతో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న బోరబండ సైట్-3 శ్మశానవాటిక

నగరంతో కిషన్‌రెడ్డి మమేకం

(1వ పేజీ తరువాయి)

రోడ్డు షోలు విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

అంబర్‌పేటతో అనుబంధం

గంగాపురం కిషన్‌రెడ్డి కేంద్ర క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగినా అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉంది. పూర్వ హిమాయత్‌నగర్‌లో ఒకసారి, పునర్విభజనలో అంబర్‌పేటగా ఏర్పడిన తర్వాత రెండుసార్లు ఆయన విజయం సాధించారు. తర్వాత ఆయన సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు విజయం సాధించారు. రెండుసార్లు అంబర్‌పేటలో అత్యధిక మెజార్టీ ఓట్లు ఆయనకు దక్కాయి. ఎంపీగా ఆయన విజయం సాధించడంలో ఈ నియోజకవర్గ ప్రజలు ప్రధాన భూమిక పోషించారు. అందుకే కిషన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో అంబర్‌పేటకు అధిక ప్రాధాన్యమిస్తూ కృతజ్ఞతాపూర్వకంగా ఉంటున్నారని స్థానిక పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

నగరాభివృద్ధి బాటలో..

నగర అభివృద్ధిలో కిషన్‌రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన 'రిపోర్ట్ టు ద పీపుల్ ప్రజెంటేషన్' (ప్రజలకు నివేదిన)లో స్పష్టం చేశారని నాయకులు చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ. 26,000 కోట్లు కేటాయింపు, మెట్రోకు రూ.1204 కోట్ల నిధులు కేటాయించడంలో కిషన్‌రెడ్డి కృషి ఉందంటున్నారు. వచ్చే ఏడాది నాటికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.715 కోట్లతో పనులు ప్రారంభించిందని, అది పూర్తయితే నగరానికే తలమానికంగా స్టేషన్ నిలవనున్నదని చెబుతున్నారు. అలాగే హైదరాబాద్‌లో 1000 లీటర్ల సామర్థ్యం గల ఆక్సీజన్ ప్లాంట్ ఏర్పాటు, ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీలో డైనమిక్ లేజర్ షో, సైఫాబాద్‌లో మింట్ మ్యూజియం ఏర్పాటు, గోల్కొండ కోటల చరిత్ర తెలిపేలా సౌండ్ అండ్ లైట్ షోలను అందుబాటులోకి తీసుకురావడం కీలకమంటున్నారు. కాచిగూడ, నాంపల్లి, బేగంపేట ఆధునికీకరణ, ఎంఎంటీఎస్ ఫేజ్-11 పనులను పూర్తి, సనత్‌నగర్‌లో నిర్మిస్తున్న ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్‌సెంటర్లు ద్వారా నగరంలోని బస్తీ దవాఖానాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర చాలా ఉందంటున్నారు. ఉస్మానియా, గోల్కొండ కోట, చార్మినార్, ట్యాంక్‌బండ్ వైభవాన్ని ప్రతిబింబించేలా ఇల్యూమినేషన్, సౌండ్ అండ్ లైట్ షోలు అందుబాటులోకి తెచ్చినట్లు చెబుతున్నారు.

సికింద్రాబాద్‌లో గెలిస్తే.. కేంద్రంలో బెర్త్ పక్కా

(1వ పేజీ తరువాయి)

గెలుపొందిన శివశంకర్ 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వంలో కీలకమైన న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1984లో సికింద్రాబాద్ నుంచి గెలిచిన టంగుటూరి అంజయ్య రాజీవ్‌గాంధీ మంత్రి వర్గంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇదే పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన బండారు దత్తాత్రేయ 1998 నుంచి 1999 వరకు వాజ్‌పేయి మంత్రి వర్గంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా.. 1999నుంచి 2001 వరకు వాజపేయి మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2003లో బండారు అర్బన్ డెవలప్‌మెంట్ పోర్ట్ పోలియో ఇచ్చారు. 2014లో నరేంద్ర మోదీ మంత్రి వర్గంలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా దత్తాత్రేయ పనిచేశారు. ఆ తర్వాత 2019, 2024లో కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి గెలుపొందారు. 2019లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా, ఆ తర్వాత సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. మళ్లీ ఇప్పుడు తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన కిషన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవి లభించింది.

చర్చిగల్లీలో పర్యటించిన కార్పొరేటర్

యూసఫ్‌గూడ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్‌లోని హనుమాన్ దేవాలయం, చర్చిగల్లీలో ఆదివారం కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పర్యటించారు. డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్డు నిర్మాణం చేయాలని స్థానికులు కోరారు. అనంతరం హనుమాన్ దేవాలయం నుంచి బంగారు మైసమ్మ ఆలయం వరకు నిర్మించాల్సిన రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు నీలిమ ఆస్పత్రి చేయూత

ఎర్రగడ్డ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పేదలకు ఉచిత వైద్య శిబిరం పేరుతో చేయూతనందిస్తున్నట్టు నీలిమ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం పీఆర్‌నగర్‌లోని ఆస్పత్రిలో గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది గర్భిణులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది ప్రభాకర్ శివ, ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీల వివాదం
వ్యాపారిపై దాడి, కిడ్నాప్

- కొన్ని గంటల్లోనే అడ్డాకులలో పట్టివేత

నార్సింగ్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన గోల్డ్, ఎలక్ట్రానిక్ వ్యాపారం చేసే వ్యక్తిని ఆర్థిక లావాదేవీల కారణంగా కర్నూల్‌కు చెందిన వారు దాడి చేసి మరీ కిడ్నాప్ చేశారు. నార్సింగ్ పోలీసులు కొన్ని గంటల వ్యవధిలో నిందితులను మహబూబ్‌నగర్ పోలీసుల సహాయంతో పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి ఆదివారం సాయంత్రం వెల్లడించారు. హైదర్షాకోట్ పోర్ట్‌వ్యూ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే శేషువర్ధన్‌రెడ్డి(37) బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం చేస్తుంటాడు. ఈయనకు కర్నూల్ నందికొట్కూరుకు చెందిన అందె క్రాంతి కుమార్(36), పి.సందీప్(36)తో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. శనివారం రాత్రి 9:30 గంటల సమయంలో శేషువర్ధన్‌రెడ్డి తన బిజినెస్ పార్ట్‌నర్ సుష్మితకు చెందిన మారుతీ ఎస్ క్రాస్ కారు (టీఎస్07హెచ్‌ఏ1221)లో వెళ్తుండగా నార్సింగ్ రోటరీ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆపారు. శేషువర్ధన్‌రెడ్డిపై దాడి చేసి మరో కారులో ఎక్కించుకొని వెళ్తుండగా నార్సింగ్ పోలీసులకు సమాచారం అందింది. వారు వచ్చి కారును తనిఖీ చేస్తుండగా రాత్రి 10 గంటల ప్రాంతంలో శేషువర్ధన్‌రెడ్డి భార్య అరుణకు ఫోన్ వచ్చింది. ఆమె నార్సింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. కిడ్నాపర్లు కారులో శేషువర్ధన్‌రెడ్డిని తీసుకొని కర్నూల్ వైపు వెళ్తున్నట్లు నార్సింగ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో మహబూబ్‌నగర్ పోలీసులను అలర్ట్ చేయగా, వారు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టారు. అడ్డాకుల టోల్‌గేట్ వద్ద కిడ్నాపర్లు మహబూబ్‌నగర్ పోలీసులకు చిక్కారు. గతంలో వీరు ఏసీల బిజినెస్ కూడా కలిసి చేశారని పోలీసులు గుర్తించారు. శేషువర్ధన్‌రెడ్డిని సురక్షితంగా అడ్డాకుల పోలీసుల సహాయంతో రక్షించగలిగామని నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. వ్యాపార లావాదేవీలను న్యాయపరంగా కోర్టు నుంచి పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమణగౌడ్, సీఐ హరికృష్ణారెడ్డి

గ్రేటర్ విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం

- స్కాడా పరిధిలోని లైన్స్‌విభాగం ఆపరేషన్ విభాగం పరిధిలోకి..
- రెండు, మూడు రోజుల్లో తుది నివేదిక

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. మెట్రోజోన్ పరిధిలో విద్యుత్‌లైన్ల విభాగాన్ని ఆపరేషన్ వింగ్ పరిధిలోకి తీసుకువచ్చే దిశగా డిస్కం కసరత్తు ప్రారంభించింది. గ్రేటర్‌జోన్‌లో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటూ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డిస్కం ఓ కమిటీని నియమించింది. ప్రస్తుతం స్కాడా ఎస్ఈ పరిధిలో పనిచేస్తున్న లైన్స్ విభాగం డీఈలు ఆపరేషన్స్ ఎస్ఈల పరిధిలోకి తీసుకువచ్చే దిశగా కమిటీ ప్రాథమికంగా సూచించింది. ఇద్దరు సీజీఎంలు, ముగ్గురు ఎస్ఈలతో ఏర్పాటు చేసిన ఈ కమిటీ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీకి ఇప్పటికే ఓ నివేదిక సమర్పించింది. ఆ నివేదికను పరిశీలించిన సీఎండీ కమిటీకి పలు సూచనలు చేయడంతో పాటు తుది నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో మెట్రోజోన్‌లో చేపట్టబోయే మార్పులు, జోన్లు, సర్కిళ్ల పునర్విభజనపై పూర్తి స్థాయిలో స్పష్టత వస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

కొత్తగా బస్ రూట్లు.. నెలవారీ పాస్‌లు.!

- ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు
- టీజీఎస్‌ఆర్టీసీగా బస్‌పాస్ వెబ్‌సైట్ మార్పు

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో కొత్త బస్‌రూట్లు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆదాయం పెంచుకునేందుకు ఏసీ బస్సుల్లో రూట్ బస్‌పాస్‌లు, చార్జీలు తగ్గించి నెల వారీ పాస్‌లను గ్రేటర్ ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. ఏసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెంచి అదనపు ఆదాయం తెచ్చేకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా పుష్పక్ ఏసీ బస్సుల్లో మొదటిసారిగా రూట్ పాస్‌లను అందుబాటులోకి తెచ్చింది. శంషాబాద్-ఎయిర్‌పోర్ట్‌లో శంషాబాద్, ఆరాంఘర్, బాలాపూర్, గచ్చిబౌలి నుంచి రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టుకు ప్రయాణించే వారి కోసం రూట్‌పాస్‌లను అందుబాటులోకి తెచ్చారు. అదే తరహాలో గ్రీన్‌మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో రూ. 1,900కే నెల వారీ బస్‌పాస్ ప్రవేశపెట్టారు. ఈ పాస్ ధర మే వరకు రూ.2,530 ఉండగా రూ.630 తగ్గించి బస్‌పాస్‌ల సంఖ్య పెంచే దిశగా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. విద్యార్థుల బస్‌పాస్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేసే http://mis.tsrtc-pass.in అనే వెబ్‌సైట్ కూడా http://mis.tgsrtcpass.comగా మార్చినట్లు గ్రేటర్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

రామోజీరావుకు పీఆర్‌ఎస్‌ఐ సంతాపం

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాభై ఏళ్ల పాటు అప్రతిహతంగా నాణ్యమైన సమాచారం ప్రసారం చేసిన మీడియా దిగ్గజం చెరుకూరి రామోజీరావు మృతికి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్‌ఎస్‌ఐ) హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీఆర్‌ఎస్‌ఐ చైర్మన్ ఎస్.రాము మాట్లాడుతూ ఆధునిక జర్నలిజంలో ఎన్నో మార్పులకు రామోజీరావు శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యదర్శి కంభంపాటి యాదగిరి మాట్లాడుతూ రామోజీ తెలుగు జాతికి చేసిన సేవలు మరువలేమని పేర్కొన్నారు. వాకిటి మధు, శ్రీనివాసరావు, కృష్ణబాజీ, రాజేష్, మోహన్‌రావు, సుబ్బారావు తదితరులు రామోజీరావుతో సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో దోపిడీ

- రూ. 14.5 లక్షలు దోచేసిన సైబర్ నేరగాళ్లు
- లింక్‌లు పంపి లైక్, సబ్‌స్క్రైబ్ చేస్తే చాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ పేరుతో సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన మహిళ నుంచి రూ. 14.5 లక్షలు దోచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన మహిళకు ఇటీవల టెలిగ్రామ్ యాప్‌లో పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. కేవలం గూగుల్ మ్యాప్‌లో మేం సూచించిన రెస్టారెంట్‌లను సబ్‌స్క్రైబ్, లైక్ చేస్తే చాలు.. డబ్బులు మీ ఖాతాలో వేస్తాం, పార్ట్‌టైమ్ జాబ్ చేసి డబ్బులు సంపాదించాలి అనుకునేవారు కింద ఇచ్చిన లింక్‌ను ఓపెన్ చేసి, రిజిస్టర్ కావచ్చు అంటూ రాసి ఉంది. నిజమని నమ్మిన ఆమె వెంటనే లింక్‌ను క్లిక్ చేసింది. ఆ తర్వాత వారు చెప్పిన విధంగానే గూగుల్ మ్యాప్స్‌లో రెస్టారెంట్లకు లైక్‌లు కొట్టడం, రేటింగ్ ఇవ్వడం, వారు చెప్పిన యూట్యూబ్ చానల్స్ వీడియోలను చూసి సబ్‌స్క్రైబ్ చేశారు. అందుకు వారు ఆమె ఖాతాలో డబ్బులు వేశారు. ఇలా కొన్నిరోజులు నమ్మించిన నేరగాళ్లు ఆ తర్వాత మీరు ఆన్‌లైన్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే ఆ డబ్బుతో తక్కువ సమయంలోనే అధిక లాభాలు సంపాదించవచ్చు అంటూ నమ్మించారు. పెద్ద మొత్తంలో లాభాలు వస్తున్నట్లు వర్చువల్‌గా చూపించారు. కానీ, డబ్బులు మాత్రం తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే బాధిత మహిళ రూ. 14.5 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేసింది. అనుమానం వచ్చిన ఆమె సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బీఆర్‌ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు గజ్జెల అజయ్ మృతి

ఖైరతాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ఖైరతాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు గజ్జెల అజయ్(38) అనారోగ్యంతో మృతిచెందాడు. అజయ్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ ఆవిర్భావం నుంచి డివిజన్ అధ్యక్షుడిగా పనిచేసి మంచి గుర్తింపు పొందారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న అజయ్ నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేసిన గజ్జెల నాగేష్‌కు అజయ్ సోదరుడు. అందరితో కలివిడిగా ఉండే అజయ్ చిన్నతనంలోనే మృతి చెందడంతో ఖైరతాబాద్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.



గజ్జెల అజయ్(ఫైల్)



స్వర్ణ పతకం అందుకుంటున్న లక్ష్మణ్‌రెడ్డి

జాతీయ స్విమ్మింగ్‌లో లక్ష్మణ్‌రెడ్డికి రెండు స్వర్ణాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ మాస్టర్ గేమ్స్‌లో హైదరాబాద్ వెటరన్ అథ్లెట్, ఎంఎల్ఆర్ ఐటీ విద్యాసంస్థల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి (77) రెండు స్వర్ణ పతకాలు సాధించారు. ఆదివారం గుజరాత్‌లో జరిగిన ఈత పోటీల్లోని 100 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో 3 నిమిషాల 32 సెకన్లలో రేసును పూర్తి చేసి, అగ్రస్థానం దక్కించుకున్నారు. అలాగే 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో 4 నిమిషాల 16 సెకన్లలో రేసును ముగించిన లక్ష్మణ్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలిచారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ - బీబీనగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 30 ఏళ్ల వ్యక్తి రైలు పట్టాల వద్ద చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే వెంటనే 8712658581 నెంబరుకు సమాచారం ఇవ్వాలని రైల్వే పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడిగా సోమ దయానంద్

రాంగోపాల్‌పేట్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం నూతన అధ్యక్షుడిగా సోమ దయానంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్ పీజీ రోడ్డులోని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘ భవనంలో ఆదివారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సోమ దయానంద్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సోమ దయానంద్ మాట్లాడుతూ.... తనపై పూర్తి విశ్వాసంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులు గౌర శ్రీనివాస్, పిప్పల అశోక్ కుమార్, కోశాధికారి ముస్త్యాల శంకర్, సంయుక్త కోశాధికారి చీల విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి కోటగిరి రఘురాంచందర్‌లతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రసన్న హనుమాన్ జయంతి

మారేడుపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పికెట్ ప్రసన్న హనుమాన్ దేవాలయంలో ఆదివారం 96వ ప్రసన్న హనుమాన్ జయంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అలంకారం, హోమం, బలిహరణము, సీతారామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సం వంటి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు హారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నిర్వహించిన రథోత్సవం కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రసన్న హనుమాన్ భక్త సమాజం బృందంవారిచే భజనలు నిర్వహించారు. పికెట్ రాంనగర్ పురవీధుల్లో రథాన్ని ఊరేగించారు. రావణాసుర లంకా దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యజ్ఞ కమిటీ ఛైర్మన్ అండాలమ్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి జి.సత్యనారాయణ, పూజారి జే.కృష్ణ చారి, మాజీ ఛైర్మన్ గంగారం, ధర్మకర్తలు తదితరలు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో గెలిస్తే... కేంద్రంలో బెర్త్ పక్కా

(1వ పేజీ తరువాయి)

గెలుపొందిన శివశంకర్ 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వంలో కీలకమైన న్యాయశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1984లో సికింద్రాబాద్ నుంచి గెలిచిన టంగుటూరి అంజయ్య రాజీవ్‌గాంధీ మంత్రి వర్గంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇదే పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందిన బండారు దత్తాత్రేయ 1998 నుంచి 1999 వరకు వాజ్‌పేయి మంత్రివర్గంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా. 1999నుంచి 2001 వరకు వాజపేయి మంత్రి వర్గంలో రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. 2003లో బండారు అర్బన్ డెవలప్‌మెంట్ పోర్ట్ పోలియో ఇచ్చారు. 2014లో నరేంద్రమోదీ మంత్రి వర్గంలో కార్మిక, ఉపాధి శాఖ మంత్రిగా దత్తాత్రేయ పనిచేశారు. ఆ తర్వాత 2019, 2024లో కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ నుంచి గెలుపొందారు. 2019లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా, ఆ తర్వాత సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. మళ్లీ ఇప్పుడు తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన కిషన్‌రెడ్డికి కేంద్ర మంత్రి పదవి లభించింది.

ప్రజాసేవకే అధిక ప్రాధాన్యం

- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా
- దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తా
- ఎమ్మెల్యే శ్రీగణేష్



విజయోత్సవ ర్యాలీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌తో ప్రవీణ్‌యాదవ్, బాలరాజ్ యాదవ్

బోయినపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీగణేష్ 6వ వార్డులో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, బాలరాజ్ యాదవ్, పాపయ్యల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు. ర్యాలీలో పాల్గొనడం కోసం కంటోన్మెంట్‌తో పాటు ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో గెలిపించిన కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవకే అధిక ప్రాధాన్యతను ఇస్తానని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదా, ప్రతాప్, శరత్, సంతోష్, కాంపల్లి శ్రీకాంత్, పవన్, ముప్పిడి మధుకర్, సదానంద్, స్థానికులు నాగభూషణం, స్వరూప, వెంకటేశం, భాగ్యరెడ్డి పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీగణేష్‌ను అడ్డగుట్ట శాస్త్రినగర్ బస్తీవాసులు మర్యాదపూర్వకంగా శ్రీగణేష్ నివాసంలో కలిసి అభినందించి, శాలువ కప్పి సన్మానం చేశారు. శ్రీగణేష్‌ను కలిసిన వారిలో శ్రీశైలం, మల్లేష్, టిప్పు, రమేష్, రాజు, మహేష్, శివ, కన్నాలు ఉన్నారు.

తిరుమలగిరి : అమ్మవార్ల ఆశీస్సులతో కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించానని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఆదివారం బొల్లారంలోని భూలక్ష్మమ్మ ఆలయంలో అమ్మవారికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్ కన్నన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి 1001 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఈ సందర్భంగా కంటోన్మెంట్ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. అనంతరం శ్రీగణేష్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నరసింహన్ కన్నన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరవింద్, సీనియర్ నాయకుడు బాలరాజ్, శ్రీధర్ యాదవ్, పూర్ణచందర్, ముకేష్, సంపత్, నరేందర్, సతీష్, రషీద్, నిఖిల్, ఉదయ్, భాను తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులాల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను సత్కరిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

బౌద్ధనగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): బీసీ కులాల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఆదివారం వారాసిగూడలో బౌద్ధనగర్ స్థానిక గంగపుత్ర సంఘం భవనాన్ని కార్పొరేటర్ కంది శైలజతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని బీసీ కులాలు సంఘటితంగా వ్యవహరిస్తూ తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. తాము తొలి నుంచే బీసీ కులాలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని తెలిపారు. వెనుకబడిన కులాలవారికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. గంగపుత్ర నూతన భవనం, కార్యాలయం ఏర్పాటుకు పద్మారావుగౌడ్ వ్యక్తిగత విరాళాన్ని అందించారని కార్పొరేటర్ కందిశైలజ తెలిపారు. గంగపుత్ర సంఘం నాయకులు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కందిశైలజ, సంఘం నేతలు దేశబోయిన రఘు, కె.సత్యనారాయణ, ప్రభాకర్, పాకమూర్తి, బాలయ్య, హరి, పుల్లయ్య, నాయకులు చంద్రశేఖర్, బెజ్జంకిరాజేష్, పాకసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఆదివారం వారాసిగూడ టర్నింగ్‌పాయింట్ వద్ద ఎస్‌వీఆర్ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ వైద్యరంగం పేదలకు భారంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తగిన వైద్యసదుపాయాలను కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్య రంగాలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని తెలిపారు. వైద్యపరీక్షలు చేయించుకున్నవారికి ఆయన ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌వీ మల్టీ స్పెషాలిటీ క్లినిక్, చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సుంకు రాంచందర్, పల్మానాలజిస్ట్ సమీర్ అహ్మద్, మహ్మద్ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక లావాదేవీల వివాదం

ఓ వ్యాపారిపై దాడి, కిడ్నాప్

- కొన్ని గంటల్లోనే అడ్డాకులలో పట్టివేత



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమణగౌడ్, సీఐ హరికృష్ణారెడ్డి

నార్సింగ్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన గోల్డ్, ఎలక్ట్రానిక్ వ్యాపారం చేసే వ్యక్తిని ఆర్థిక లావాదేవీల కారణంగా కర్నూల్‌కు చెందిన వారు దాడి చేసి మరీ కిడ్నాప్ చేశారు. నార్సింగ్ పోలీసులు కొన్ని గంటల వ్యవధిలో నిందితులను మహబూబ్‌నగర్ పోలీసుల సహాయంతో పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి ఆదివారం సాయంత్రం వెల్లడించారు. హైదర్షాకోట్ పోర్ట్‌వ్యూ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే శేషువర్ధన్‌రెడ్డి(37) బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం చేస్తుంటాడు. ఈయనకు కర్నూల్ నందికొట్కూరుకు చెందిన అందె క్రాంతి కుమార్(36), పి.సందీప్(36)తో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. శనివారం రాత్రి 9:30 గంటల సమయంలో శేషువర్ధన్‌రెడ్డి తన బిజినెస్ పార్ట్‌నర్ సుష్మితకు చెందిన మారుతీ ఎస్‌క్రాస్ కారు(టీఎస్07హెచ్‌ఏ1221)లో వెళ్తుండగా నార్సింగ్ రోటరీ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ఆపారు. శేషువర్ధన్‌రెడ్డిపై దాడి చేసి మరో కారులో ఎక్కించుకొని వెళ్తుండగా నార్సింగ్ పోలీసులకు సమాచారం అందింది. వారు వచ్చి కారును తనిఖీ చేస్తుండగా రాత్రి 10 గంటల ప్రాంతంలో శేషువర్ధన్‌రెడ్డి భార్య అరుణకు ఫోన్ వచ్చింది. ఆమె నార్సింగ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. కిడ్నాపర్లు కారులో శేషువర్ధన్‌రెడ్డిని తీసుకొని కర్నూల్ వైపు వెళ్తున్నట్లు నార్సింగ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో మహబూబ్‌నగర్ పోలీసులను అలర్ట్ చేయగా, వారు చెక్‌పోస్టుల వద్ద నిఘా పెట్టారు. అడ్డాకుల టోల్‌గేట్ వద్ద కిడ్నాపర్లు మహబూబ్‌నగర్ పోలీసులకు చిక్కారు. గతంలో వీరు ఏసీల బిజినెస్ కూడా కలిసి చేశారని పోలీసులు గుర్తించారు. శేషువర్ధన్‌రెడ్డిని సురక్షితంగా అడ్డాకుల పోలీసుల సహాయంతో రక్షించగలిగామని నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్, ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు. వ్యాపార లావాదేవీలను న్యాయపరంగా కోర్టు నుంచి పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు.

కూచిపూడి రంగప్రవేశం





ప్రముఖ దంత వైద్యులు ఎం.ఎస్ గౌడ్ మనుమరాళ్లు, కీర్తి, వికాస్‌గౌడ్ దంపతుల కూతుళ్లు త్రిఖగౌడ్, మిష్కగౌడ్ ఆదివారం మాదాపూర్‌లోని శిల్పకళా వేదికగా కూచిపూడి రంగప్రవేశం చేశారు. నృత్య ప్రదర్శన ఆద్యంతం సభికులను ఆకట్టుకుంది. కూచిపూడి నాట్యగురువు జ్యోతిరెడ్డి పర్యవేక్షణలో గౌడ సిస్టర్స్ రంగ ప్రవేశానికి ప్రముఖ సినీనటుడు సుమన్, విశ్రాంత ఐఏఎస్‌లు కాకి మాధవరావు, కేవీ రమణాచారి, తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విశ్రాంత న్యాయమూర్తి ఈశ్వరయ్య, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సాయిబాబాగౌడ్, భారతీయం సత్యవాణి, నృత్య విమర్శకుడు జీవీ అన్నారావు తదితరులు హాజరయ్యారు.

తవ్వేశారు.. వదిలేశారు

(1వ పేజీ తరువాయి)



రెజిమెంటల్ బజార్‌లో తవ్వి వదిలివేసిన రోడ్డు

చెల్లించిన అనంతరం రోడ్డు తవ్వేందుకు అనుమతినిస్తారు. పనులు పూర్తయిన అనంతరం జీహెచ్ఎంసీ పునరుద్ధరణ పనులు చేపడుతుంది. ఈ విషయంలో వాటర్‌బోర్డుకు మినహాయింపునిచ్చారు. ఇంజనీరింగ్ వ్యవస్థ ఆ విభాగంలో కూడా ఉండడంతో కొద్ది మేర రోడ్డు తవ్వే పనులకు సంబంధించి పునరుద్ధరణ పనులు చేసే బాధ్యత బోర్డుకు అప్పగిస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు. అయితే, చాలా ప్రాంతాల్లో బోర్డు అధికారులు రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టడం లేదు. లీకేజీల అరెస్టు, పైపులైన్ల మార్పు కోసం రహదారులు తవ్వి వదిలేస్తున్నారు. సకాలంలో పునరుద్ధరణ పనులు చేయని పక్షంలో సంబంధిత అధికారుల నుంచి జీహెచ్ఎంసీ వివరణ కోరే అవకాశముంది. అయినా బల్దియా బాధ్యత విస్మరిస్తోంది.

ఎన్నికల కోడ్ వల్లే ..

ఎన్నికల కోడ్ ఉండడం వల్లే పనుల్లో కొంత జాప్యం జరిగింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన నేపథ్యంలో రోడ్ల నిర్మాణం, పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తామని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారొకరు చెప్పారు. కోడ్ అమలులో ఉన్నప్పుడు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టవద్దు.. మరమ్మతు, నిర్వహణ పనులు చేసే అవకాశమున్నా అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

కొత్తగా బస్ రూట్లు.. నెలవారీ పాస్‌లు.!

- ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఆర్టీసీ చర్యలు
- టీజీఎస్‌ఆర్టీసీగా బస్‌పాస్ వెబ్‌సైట్ మార్పు



హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో కొత్త బస్‌రూట్లు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఆదాయం పెంచుకునేందుకు ఏసీ బస్సుల్లో రూట్ బస్‌పాస్‌లు, చార్జీలు తగ్గించి నెల వారీ పాస్‌లను గ్రేటర్ ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. ఏసీ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెంచి అదనపు ఆదాయం తెచ్చేకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసింది. అందులో భాగంగా పుష్పక్ ఏసీ బస్సుల్లో మొదటిసారిగా రూట్ పాస్‌లను అందుబాటులోకి తెచ్చింది. శంషాబాద్-ఎయిర్‌పోర్ట్‌లో శంషాబాద్, ఆరాంఘర్, బాలాపూర్, గచ్చిబౌలి నుంచి రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్టుకు ప్రయాణించేవారి కోసం రూట్‌పాస్‌లను అందుబాటులోకి తెచ్చారు. అదే తరహాలో గ్రీన్‌మెట్రో లగ్జరీ ఏసీ బస్సుల్లో రూ.1,900కే నెల వారీ బస్‌పాస్ ప్రవేశపెట్టారు. ఈ పాస్ ధర మే వరకు రూ.2,530 ఉండగా రూ.630 తగ్గించి బస్‌పాస్‌ల సంఖ్య పెంచే దిశగా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. విద్యార్థుల బస్‌పాస్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేసే http://mis.tsrtcpass.in అనే వెబ్‌సైట్ కూడా http://mis.tgsrtcpass.comగా మార్చినట్లు గ్రేటర్ ఈడీ వెంకటేశ్వర్లు తెలిపారు.

గ్రేటర్ విద్యుత్ వ్యవస్థ మరింత బలోపేతం

- స్కాడా పరిధిలోని లైన్స్‌విభాగం ఆపరేషన్ విభాగం పరిధిలోకి
- రెండు, మూడు రోజుల్లో తుది నివేదిక

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ పరిధిలో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. మెట్రోజోన్ పరిధిలో విద్యుత్‌లైన్ల విభాగాన్ని ఆపరేషన్ వింగ్ పరిధిలోకి తీసుకువచ్చే దిశగా డిస్కం కసరత్తు ప్రారంభించింది. గ్రేటర్‌జోన్‌లో విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డిస్కం ఓ కమిటీని నియమించింది. ప్రస్తుతం స్కాడా ఎస్ఈ పరిధిలో పనిచేస్తున్న లైన్స్ విభాగం డీఈలు ఆపరేషన్స్ ఎస్ఈల పరిధిలోకి తీసుకువచ్చే దిశగా కమిటీ ప్రాథమికంగా సూచించింది. ఇద్దరు సీజీఎంలు, ముగ్గురు ఎస్ఈలతో ఏర్పాటు చేసిన ఈ కమిటీ టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూకీకి ఇప్పటికే ఓ నివేదిక సమర్పించింది. ఆ నివేదికను పరిశీలించిన సీఎండీ కమిటీకి పలు సూచనలు చేయడంతో పాటు తుది నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెండు, మూడు రోజుల్లో మెట్రోజోన్‌లో చేపట్టబోయే మార్పులు, జోన్లు, సర్కిళ్ల పునర్విభజనపై పూర్తి స్థాయిలో స్పష్టత వస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.



పికెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్వీట్స్ పంపిణీ చేస్తున్న కంటోన్మెంట్ బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల సంబురాలు

మారేడుపల్లి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ 3వసారి ఆదివారం సాయంత్రం ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఎన్.నాగభూషణంరెడ్డి ఆధ్వర్యంలో పికెట్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్‌రాం, డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహాల వద్ద మోదీ కటౌట్‌ను ఏర్పాటు చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. వాహనదారులకు, స్థానికులకు లడ్డు, స్వీట్‌ను అందజేస్తూ వేడుకగా సంబురాలను నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో బీజేపీ సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్, బి.ఎన్.శ్రీను, పరశురామ్, టోపీ శంకర్, ధనుంజయ చారి, విజయానంద్, ప్రేమ్, సతీష్, గౌరీ శంకర్ పాల్గొన్నారు.

రామోజీరావుకు పీఆర్ఎస్ఐ సంతాపం

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాభై ఏళ్ల పాటు అప్రతిహతంగా నాణ్యమైన సమాచారం ప్రసారం చేసిన మీడియా దిగ్గజం చెరుకూరి రామోజీరావు మృతికి పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పీఆర్ఎస్ఐ ఛైర్మన్ ఎస్.రాము మాట్లాడుతూ ఆధునిక జర్నలిజంలో ఎన్నో మార్పులకు రామోజీరావు శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యదర్శి కంభంపాటి యాదగిరి మాట్లాడుతూ రామోజీ తెలుగు జాతికి చేసిన సేవలు మరువలేమని పేర్కొన్నారు. వాకిటి మధు, శ్రీనివాసరావు, కృష్ణ బాజీ, రాజేష్, మోహన్‌రావు, సుబ్బారావు తదితరులు రామోజీరావుతో సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో దోపిడీ

- రూ. 14.5 లక్షలు దోచేసిన సైబర్ నేరగాళ్లు
- లింక్‌లు పంపి లైక్, సబ్‌స్క్రైబ్ చేస్తే చాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ పేరుతో సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన మహిళ నుంచి రూ.14.5లక్షలు దోచేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన మహిళకు ఇటీవల టెలిగ్రామ్ యాప్‌లో పార్ట్‌టైమ్ జాబ్స్ పేరుతో ఒక మెసేజ్ వచ్చింది. కేవలం గూగుల్ మ్యాప్‌లో మేం సూచించిన రెస్టారెంట్‌లను సబ్‌స్క్రైబ్, లైక్ చేస్తే చాలు.. డబ్బులు మీ ఖాతాలో వేస్తాం, పార్ట్‌టైమ్ జాబ్ చేసి డబ్బులు సంపాదించాలి అనుకునేవారు కింద ఇచ్చిన లింక్‌ను ఓపెన్ చేసి, రిజిస్టర్ కావచ్చు అంటూ రాసి ఉంది. నిజమని నమ్మిన ఆమె వెంటనే లింక్‌ను క్లిక్ చేసింది. ఆ తర్వాత వారు చెప్పిన విధంగానే గూగుల్ మ్యాప్స్‌లో రెస్టారెంట్లకు లైక్‌లు కొట్టడం, రేటింగ్ ఇవ్వడం, వారు చెప్పిన యూట్యూబ్ చానల్స్ వీడియోలను చూసి సబ్‌స్క్రైబ్ చేశారు. అందుకు వారు ఆమె ఖాతాలో డబ్బులు వేశారు. ఇలా కొన్నిరోజులు నమ్మించిన నేరగాళ్లు ఆ తర్వాత మీరు ఆన్‌లైన్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే ఆ డబ్బుతో తక్కువ సమయంలోనే అధిక లాభాలు సంపాదించవచ్చు అంటూ నమ్మించారు. పెద్ద మొత్తంలో లాభాలు వస్తున్నట్లు వర్చువల్‌గా చూపించారు. కానీ, డబ్బులు మాత్రం తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే బాధిత మహిళ రూ.14.5 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేసింది. అనుమానం వచ్చిన ఆమె సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నగరంతో కిషన్‌రెడ్డి మమేకం

(1వ పేజీ తరువాయి)

రోడ్డు షోలు విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు.

అంబర్‌పేటతో అనుబంధం

గంగాపురం కిషన్‌రెడ్డి కేంద్ర క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగినా అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉంది. పూర్వ హిమాయత్‌నగర్‌లో ఒకసారి, పునర్విభజనలో అంబర్‌పేటగా ఏర్పడిన తర్వాత రెండుసార్లు ఆయన విజయం సాధించారు. తర్వాత ఆయన సికింద్రాబాద్ ఎంపీగా రెండుసార్లు విజయం సాధించారు. రెండుసార్లు అంబర్‌పేటలో అత్యధిక మెజార్టీ ఓట్లు ఆయనకు దక్కాయి. ఎంపీగా ఆయన విజయం సాధించడంలో ఈ నియోజకవర్గ ప్రజలు ప్రధాన భూమిక పోషించారు. అందుకే కిషన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో అంబర్‌పేటకు అధిక ప్రాధాన్యమిస్తూ కృతజ్ఞతా పూర్వకంగా ఉంటున్నారని స్థానిక పార్టీ నేతలు పేర్కొంటున్నారు.

నగరాభివృద్ధి బాటలో...

నగర అభివృద్ధిలో కిషన్‌రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయాన్ని ఆయన 'రిపోర్ట్ టు ద పీపుల్ ప్రజెంటేషన్' (ప్రజలకు నివేదిన)లో స్పష్టం చేశారని నాయకులు చెబుతున్నారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి రూ.26,000 కోట్లు కేటాయింపు, మెట్రోకు రూ.1204 కోట్ల నిధులు కేటాయించడంలో కిషన్‌రెడ్డి కృషి ఉందంటున్నారు.

వచ్చే ఏడాది నాటికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా ఆధునికీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.715 కోట్లతో పనులు ప్రారంభించిందని, అది పూర్తయితే నగరానికే తలమానికంగా స్టేషన్ నిలవనున్నదని చెబుతున్నారు. అలాగే హైదరాబాద్‌లో 1000 లీటర్ల సామర్థ్యం గల ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు, ఓయూ క్యాంపస్ ఆర్ట్స్ కాలేజీలో డైనమిక్ లేజర్ షో, సైఫాబాద్‌లో మింట్ మ్యూజియం ఏర్పాటు, గోల్కొండ కోటల చరిత్ర తెలిపేలా సౌండ్ అండ్ లైట్ షోలను అందుబాటులోకి తీసుకురావడం కీలకమంటున్నారు. కాచిగూడ, నాంపల్లి, బేగంపేట ఆధునికీకరణ, ఎంఎంటీఎస్ ఫేజ్-11 పనులను పూర్తి, సనత్‌నగర్‌లో నిర్మిస్తున్న ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్‌సెంటర్లు ద్వారా నగరంలోని బస్తీ దవాఖానాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయడంలో ఆయన పాత్ర చాలా ఉందంటున్నారు. ఉస్మానియా, గోల్కొండ కోట, చార్మినార్, ట్యాంక్‌బండ్ వైభవాన్ని ప్రతిబింబించేలా ఇల్యూమినేషన్, సౌండ్ అండ్ లైట్ షోలు అందుబాటులోకి తెచ్చినట్లు చెబుతున్నారు.

వీరశైవ లింగాయత్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

- అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

రవీంద్రభారతి, జూన్ 9 (ఆంధ్ర జ్యోతి): వీరశైవ లింగాయత్‌లు అన్ని రంగాల్లో రాణించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌సీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్ విద్యార్థులను సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీరశైవ లింగాయత్ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. లింగాయత్, లింగ బలిజలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. పిల్లల్ని విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎంతోమంది అమరుల త్యాగఫలితం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం యువజన సంఘం అధ్యక్షుడు పెద్దపట్ల భరత్, కార్యదర్శి కడపల్ల సోమేశ్వరరావు, నిజామాబాద్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, దాట్ల హనుమత్ రాజు, పెట్లోళ్ల సంగమేశ్వర్, మల్లిఖార్జున్, శెట్టి శివకుమార్, దినేష్ పాటిల్, శివ శరణ్, రాచప్ప, శివప్ప, గాజుల శివకుమార్, సూర్యశ్రావణి, విద్యులత, అశ్విని, బసవరాజ్, తదితరులు పాల్గొన్నారు.